# మున్నూరు కాపు సంఘం 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మెదక్ డిసెంబర్ 19 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి మున్నూరు కాపు సంఘం 2026. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం పిట్లం బేసు లో గల మున్నూరు కాపు సంఘము భవనంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు జిల్లా అధ్యక్షుడు.బట్టి ఉదయ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు. బండ నారాయణ పటేల్, యువక మండలి జిల్లా కన్వీనర్. బోనగిరి చంద్రశేఖర్ పటేల్ ,పట్టణ అధ్యక్షుడు కొంగోటి గటేష్ పటేల్ , పిట్లం బేస్ శాఖ అధ్యక్షులు. ఆకారం యాదగిరి పటేల్, సంగాయిపేట నర్సింలు పటేల్, ఆకుల బిక్షపతి పటేల్, నాయిని ప్రసాద్ పటేల్ మరియు మున్నూరు కాపు ప్రెస్ కుటుంబ సభ్యుల పటేల్స్ ఆయా సంఘాల సభ్యులు ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది

# టూ వీలర్స్ మెకానిక్ నూతన కార్యవర్గం



మెదక్ డిసెంబర్ 19 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం నాడు మెదక్ పట్టణంలోని వెస్లీ కాలేజీలో తెలంగాణ రాష్ట్రంలో టూ వీలర్స్ మెకానిక్ మరియు వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల బాలరాజు మెదక్ పట్టణ మాజీ అధ్యక్షుడు సుబేదార్ బాలకృష్ణ మానేపల్లి రవీందర్ గార్ల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా వ్యాకల సందీప్ ఉపాధ్యక్షులుగా కోడెల మహేష్ ప్రధాన కార్యదర్శిగా చేకూరి రాజేందర్ రెడ్డి సహాయ కార్యదర్శిగా బండమీది శంకర్ గౌడ్ కోశాధికారులుగా ఎండి సద్దాం హుస్సేన్ నాగారం బాలరాజు ఎందుకున్నారు మాపై ఎంతో నమ్మకంతో నూతన కార్యవర్గాని ఉన్నందుకు మెకానికుల సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మెకానిక్ సభ్యులు వర్గాలు తదితరులు పాల్గొన్నారు

# బీరంగూడను ప్రత్యేక డివిజన్గా ప్రకటించాలి

## మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

- రెండు డివిజన్ లతో భవిష్యత్తులో పరిపాలనపరంగా ఇబ్బందులకు తలెత్తే అవకాశం
- మొత్తం నాలుగు డివిజన్ ఏర్పాటు చేయాలి



అమీన్పూర్, డిసెంబర్ 19(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి అమీన్పూర్ ప్రాంతాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం నాలుగు డివిజన్లుగా పునర్విభజించాల్సిన అవసరం ఉందని అమీన్పూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ జిహెచ్ఎం సి అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన అమీన్పూర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికా రులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం సుమారు 1,18,500 ఓటర్లు ఉన్నారని తెలిపారు.ఇంత భారీ జనాభా ఉన్న ప్రాం తాన్ని కేవలం అమీన్పూర్, సుల్తాన్పూర్ డివిజన్లకే పరిమితం చేయడం వల్ల భవిష్యత్తులో పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలకు మెరుగైన సేవలు అందిం చాలంటే అమీన్పూర్తో పాటు బీరంగూడ, కిష్టారె డిపేట్, పీజేఆర్ కాలనీ పేర్లతో నాలుగు ప్రత్యేక డివి జన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ ప్రాం తాన్ని ప్రత్యేక డివిజన్ ప్రకటించడం అత్యవస రమని ఆయన స్పష్టం చేశారు. అలాగే పటాన్చెరు నియోజకవర్గానికి సంబంధించిన జోనల్ కార్యా లయాన్ని అమీన్పూర్లో ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. ఇలా చేస్తే పరిపాలన మరింత సమర్థవంతంగా జరిగి, ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుతాయని నందారం నరసింహ గౌడ్ తెలిపారు.

# రుక్మాపూర్ ఉపసర్పంచిగా కోలుపుల రామస్వామి



చేగుంట డిసెంబర్ 19 మెదక్ టుడే న్యూస్చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామ పంచాయతి ఎన్నికలలో రుక్మపూర్ గ్రామ పంచాయతీ ఎనికలో 3వ వర్డ్ నెంబర్ కొలుపుల రామస్వామి ఎన్నికైనారు. రుక్మపూర్ గ్రామ సర్పంచ్ కంచనపల్లి నవీన్, ఉప సర్పంచ్ గా కొప్పుల రామస్వామి ఎన్నికైనారు. రామస్వామిని ఉపసర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ రామస్వామి మాట్లాడుతూ నాకు సహ కరించిన అందరికి వృదయ పుర్వక క్రుతజ్ఞతలు అన్నారు. ఈ మేలు ఎప్పటికి మర్వలేను అందరం కల్సి గ్రామని అబివృది చేసుకుందం అన్నారు.

# నేటి నుండి రైతులు మరియు డీలర్లు ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ అప్ ద్వారానే యూరియాని కొనుగోలు చేయాలి.

## జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్



మెదక్ జిల్లా రామాయంపేట డిసెంబర్ 19 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి శనివారం నాడు యూరియా అప్ ను లైవ్ చేయడం జరుగుతుంది.మీ మొబైల్ ను వుపయోగించి మీ ఇంటి నుండే యూరియా బుకింగ్ అప్లికేషన్ సులభంగా లాగిన్ అవ్వొచ్చు. జిల్లా లోని రిటైలర్ల వారీగా అందుబాటులో వున్నా యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాక్ ను ఎవరైనా తనిఖీ చేయవచ్చు .యూరియా బుకింగ్ ను పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు రోఫర్ పట్టాదారులు నాన్ పట్టా ఎన్ డి ఎస్ రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు. మీ గుర్తింపును నిర్ధారించడానికి మరియు బుకింగ్ ను సురక్షితం చేయడానికి మీ పిపిబితో లింక్ చేయబడిన మొబైల్ నంబర్కు ఒక వన్ టైం పస్వర్డ్ ఓటీపీ పంపబడుతుంది. రిటైలర్లు నివేదించిన రియల్ టైం స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు. మీ బుకింగ్ విజయవంతంగా పూర్తయిన తరువాత మీ రెఫెర్న్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐ డి రూపొందించబడు తున్నది . మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీరణం ఆధారంగా బుక్ చేసుకోడానికి అందుబాటులో వున్నా యూరియా బ్యాగుల సంఖ్యా స్వయంచాలకంగా నిర్ణయించబడుతుం దనీ జిల్లా వ్యవసాయ అధికారి శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు

# గ్యాంగ్ రేప్ కు పాల్పడిన నిందితులను ఎన్ కౌంటర్ చేయాలి :ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు

**-బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన కమిటీ సభ్యులు**

**కేసు విచారణలో రాజకీయ ప్రమేయం లేకుండా చూడాలని డిమాండ్**



మహబూబ్ నగర్ జిల్లా, డిసెంబర్,19,మెదక్ టుడే న్యూస్:



మూసాపేట మండలం వేముల గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన గ్యాంగ్ రేప్ బాధితురాలి కుటుంబ సభ్యులను ఎస్సి, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పరామర్శించి ఘటన గురుంచి పలు విషయాలను తెలుసుకున్నారు. అత్యాచార ఘటన జరిగిన స్థలాన్ని వారు పరిశీలించి పలు విషయాలను విచారించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత యువతి ప్రవళికను అత్యాచారం హత్య చేసి చంపిన దండగులను ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా అరెస్ట్ చేసి తక్షణ శిక్ష కింద ఎన్ కౌంటర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది చాలా హేయమైన చర్య అని అన్నారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకొని యెడల రాష్ట్ర మరియు జాతీయ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబ సభ్యుల తరఫున న్యాయపోరాటం చేస్తామని అన్నారు. అలాగే బాధిత కుటుంబానికి రూ. 50 లక్షలు ఎక్స్ గ్రేషియా మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ ఘటన బుధవారం నాడు రాత్రి 7 గంటల నుండి 9 గంటల సమయంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఉన్న రోజు జరిగిందని, ఎన్నికల ఫలితాలు ఏర్పడిన సాయంత్రం సమయంలో డీజే పెట్టినప్పుడు అదే అదునుగా భావించి దుండగులు ఈ అత్యాచారం మరియు హత్యకు పాల్పడినట్లు వారు తెలిపారు. ఆ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన వ్యక్తి యొక్క డ్రైవర్ తమ్ముడు మరియు మిగతా వారు ఈ అత్యాచారానికి హత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది కాబట్టి ఈ సంఘటనలో రాజకీయాలు, రాజకీయ నాయకులు తల దూర్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, రాజకీయాలకు అతీతంగా నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టొద్దని అన్నారు. ఈ కార్యక్ర మంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు సి.పరుశరాములు,మహబూబ్ నగర్ జిల్లా కమిటీ సభ్యులు డీవీఎంసీ సభ్యులు కంచె లక్ష్మణ్, ఆది రవీంద్ర బాబు, బాలయ్య, ఇస్లావత్ మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# కరీంనగర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మోడల్ పోలింగ్






చేగుంట డిసెంబర్ 19 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం కరీంనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మోడల్ ఎలక్షన్ నిర్వహించడం జరిగింది ఈ రోజున నిజమైన ఎలక్షన్స్ కు తలదన్నే విధంగా నిర్వహించారు. పాఠశాల సోషల్ టీచర్ శ్రీ కే.పెంటా గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులను సన్నద్ధం చేయడం జరిగింది. ఈ ఎలక్షన్స్ లో హెడ్ గర్ల్ ఆఫ్ ది స్కూల్ కు పోటీ అభ్యర్థులుగా ఎం. ప్రణీత ,ఆర్ .సంగీత ,కే. ప్రవళిక ,జి . ఇందు ఎం. విష్ణు ప్రియ పోటీ అభ్యర్థులుగా నిలబడడం జరిగింది అదేవిధంగా హెడ్ బాయ్ ఆఫ్ ది స్కూల్ పోటీ అభ్యర్థులుగా కే. కార్తీక్ , జె.గౌతమ్.జె .జగదీష్, ఆర్ .కౌశిక్ అభ్యర్థులుగా నిలబడడం జరిగింది. పోలింగ్ సిబ్బంది గా ప్రణవి ,సాయి దీప, సుస్మిత ,శ్రావణి, సంకీర్తన పోలింగ్ ఏజెంట్లుగా పద్మ మున్న గవారు ఉత్సాహవంతంగా పాల్గొనడం జరిగింది. ఈ ఎలక్షన్లలో హెడ్ గర్ల్ఆఫ్ ది స్కూల్ గా ఆర్ .సంగీత, టెన్త్ క్లాస్, హెడ్ బాయ్ ఆఫ్ ది స్కూల్ కే .కార్తీక్ విజయం సాధించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కృపాకర్ రెడ్డి సార్, పెంటా గౌడ్ ,వాణి , సునీత , జగన్ ,కృష్ణమూర్తి ,పాల్గొనడం జరిగింది

# ఎలక్షన్ ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్



చేగుంట డిసెంబర్ 19 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం రెడ్డిపల్లి వడ్డెర కాలనీవాసులకు ఎలక్షన్ ముందు ఇచ్చిన మాట ప్రకారం వడ్డెర కాలనీవాసులకు బోరు మోటర్ ఇప్పించి దాహం తీర్చిన సర్పంచ్.మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెపు వెంగళరావు. మాట్లాడుతూ.రెడ్డిపల్లి వడ్డెర కాలనీకి బోరు మోటర్ బిగించడం జరిగింది.సర్పంచ్ నరసింహ, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్స్ కాలనీ పెద్దల సమక్షంలోమోటార్ బిగించడం జరిగింది. దానివల్ల కాలనీవాసులకు నీటి సమస్య తీరింది. ఏదైతే ఎలక్షన్ ముందు ప్రచారంలో కాలనీవాసులూ మాకు బోరుంది కానీ దానికి మోటార్ లేదు దానివల్ల నీటి సమస్యగా ఉంది. అంటే మేము మాట ఇచ్చిన ప్రకారం గెలిచిన. వెంటనే వారికి మోటార్ ఇచ్చి నీటి సమస్యను తీర్చడం జరిగింది అన్నారు. అలాగే రెడ్డిపల్లి గ్రామంలో గాని కాలనీలో గాని ఎలాంటి సమస్యలు ఉన్న మాది మీది అని వర్గాలు లేకుండా అన్ని వార్డుల సమస్యలు తీర్చడానికి మేము ముందుండి పని చేయడం జరుగుతుందని అన్నారు. సర్పంచ్ నర్సింలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రెడ్డిపల్లి కాలనీకి ఉపసర్పంచ్ పదవి ఇవ్వడం లేదని వడ్డెర కాలనీ ప్రజలు ఎలక్షన్ ముందు మమ్మల్ని అడిగిన మాట ప్రకారం మేము గెలిస్తే మీకు ఉపసర్పంచ్ పదవి ఇవ్వడం జరుగుతుంది. అని చెప్పడం దాని ప్రకారం మేము గెలిచాము వారికి ఉపసర్పంచ్ పదవి ఇవ్వడం జరిగిందని అన్నారు.వారు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కళ ఈరోజు నెరవేరిందని వారు చాలా సంతోషించారు.అలాగే ఎన్నో రోజుల నుండి పెండింగ్లో ఉన్న పనులన్నీ మేము ఒక్కొక్కటి తీరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేపు వెంగళరావు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్. సర్పంచ్ శినాషణ నర్సింలు. ఉప సర్పంచ్ ఉప్పుస్వామి. సెక్రటరీ సమీనా సుల్తానా. స్వామి. రాధిక. రేణుక.సరళ.సిద్ధవ. స్వామి.రమేష్. రాజు, హరి.మల్లేష్.వెంకయ్య. దుర్గయ్య. వెంకటి. రాజు. పాల్గొన్నారు.

